నేటి నుంచి దూరవిద్య పరీక్షలు

ప్రజాశక్తి - కడప అర్బన్

జిల్లాలో దూరవిద్య పరీక్షలను ఈ నెల 18 నుంచి 27 వరకు నిర్వహించనున్నట్లు కలెక్టర్ విజయరామరాజు, డిఇఒ అనురాధ ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. పరీక్షలు మధ్యాహ్నం 2.30 గంటల నుంచి 5.30 గంటల వరకు ఉంటాయని తెలిపారు. 41 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఇందులో 13 కేంద్రాలు పదవతరగతి విద్యార్థుల కోసం, 28 కేంద్రాలు ఇంటర్మీడియట్ విద్యార్థుల కోసం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పదవతరగతి విద్యార్థులు 2,408 మంది, ఇంటర్మీడియట్ విద్యార్థులు 7,021 మంది పరీక్షలు రాయనున్నారని పేర్కొన్నారు. పదవతరగతి పరీక్షలకు 26 మంది చీఫ్ సూపరింటెండెంట్స్, డిపార్ట్‌మెంట్ ఆఫీర్లు, ఇంటర్మీడియట్ పరీక్షలకు 56 మంది చీఫ్ సూపరింటెండ్‌ంట్స్, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్స్‌ను నియమించామని తెలిపారు. ఆరుగురు ఫ్లైయింగ్ స్క్వాడ్స్‌ను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.

నేటి నుంచి 'పది' పరీక్షలు

- అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు
- పరీక్ష కేంద్రాలను 'నో ఫోన్ జోన్'గా ప్రకటన
- హాజరు కానున్న 27, 858 మంది విద్యార్థులు

పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న పర్యవేక్షణాధికారి ఎం.వి. కృష్ణారెడ్డి

ప్రజాశక్తి - కడప అర్బన్

జిల్లాలో పదవత తరగతి పబ్లిక్ పరీక్షలు ఈ నెల 18 నుంచి ప్రారంభం కానున్నాయి. పరీక్షలకు సంబంధించి అన్ని ఏర్పాట్లను అధికారులు పూర్తి చేశారు. జిల్లాలో ఉన్న 581 పాఠశాలల నుంచి 27,858 విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. ఇందులో 14,269 మంది అబ్బాయిలు, 13,589 మంది అమ్మాయిలు ఉన్నారు. ఉదయం 9,30 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు పరీక్ష ఉంటుంది. విద్యార్థులు పరీక్ష కేంద్రానికి ఉదయం 8.45 గంటలకే చేరుకోవాలి. పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు 153 పరీక్షా కేంద్రాలకు చీఫ్ సూపరింటెండెంట్స్, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్స్‌ను ఏర్పాటు చేశారు. పరీక్షా కేంద్రాలకు 1,320 మంది ఇన్విజిలేటర్స్‌ను, 153 మంది సిట్టింగ్ స్క్వాడ్స్‌ను నియమించారు. అన్ని పరీక్షా కేంద్రాలను 'నో ఫోన్ జోన్'గా ప్రకటించారు. మాస్ కాపీయింగ్‌కు తావు లేకుండా పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించారు. కేంద్రాలలో మౌలిక వసతుల బాధ్యత ఎంఇఒలకు అప్పగించారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా ఆర్‌టిసి బస్సులను ఏర్పాటు చేశారు. 7 ఫ్లైయింగ్ స్క్వాడ్స్, టాస్క్‌ఫోర్స్ టీమ్స్‌ను ఏర్పాటు చేశారు. పరీక్షా కేంద్రాలలోకి ఎలాంటి ఎలాక్ట్రానిక్ పరికరాలును అనుమతించారు. పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. మెడికల్ సిబ్బందిని నియమించారు. సమస్యాత్మక కేంద్రాలలో అదనపు సిట్టింగ్ స్క్వాడ్స్, సిసి కెమెరానలు ఏర్పాటు చేశారు. ప్రతి ప్రశ్నాపత్రానికి క్యూఆర్ కోడ్ ఇచ్చారు. ప్రశ్నాపత్రాన్ని ఏ పరీక్ష కేంద్రం నుంచి బయటకు వచ్చిన కఠిన చర్యలు ఉంటాయని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. పరీక్ష నిర్వాహకులందరికి ఐడి కార్డ్స్ ఇచ్చారు. పరీక్షలకు సంబంధించి సందేహాలు నివృత్తి చేయుటకు డిఇఒ కార్యాలయంలో 9573133385 నంబరతో కంట్రోల్ రూం ఏర్పాటు చేశారు.

సజావుగా పరీక్షలు నిర్వహించాలి : డిఆర్‌ఒ

జిల్లాలో 10వ తరగతి పరీక్షలు సజావుగా ప్రశాంత వాతావరణంలో నిర్వ హించాలని డిఆర్‌ఒ గంగాధర్ గౌడ్ అధికారులను ఆదేశించారు. ఆదివారం డిఇఒ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 18 నుంచి 30 తేదీ వరకు ఈ పరీక్షలు ఉంటాయని పేర్కొన్నారు. 153 పరీక్షా కేంద్రాల్లో 27,858 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షా కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించారని చెప్పారు. సమావేశంలో పరీక్షల పర్యవేక్షణాధికారి ఎం.వి.కృష్ణారెడ్డి, డిఇఒ అనురాధ పాల్గొన్నారు.

ప్రజా చైతన్యం కలిగించడమే లెనినిజం

లెనిన్ పుస్తకావిష్కరణ సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి, ప్రజా వైద్యులు

ప్రజాశక్తి - కడప అర్బన్

ఉమ్మడి ప్రయోజనాల పట్ల ప్రజా చైతన్యం కలిగించడమే లేనినిజమని, చరిత్ర నిర్మాతలు ప్రజలేనని లెనిన్ సూక్తి అని సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం స్థానిక సి.పి.బ్రౌన్ గ్రంథాలయ సమావేశ మందిరంలో సిపిఎం జిల్లా కార్యదర్శి అధ్యక్షతన 'లెనిన్ నేడు లేడు .. చూడు జనంలో ఉన్నాడు" లెనిన్ జీవిత కథనం పిళ్లా కుమారస్వామి రాసిన 35 పేజీల పుస్తకావిష్కరణ సభ నిర్వహించారు. ఈ పుస్తకాన్ని ప్రముఖ ప్రజా వైద్యులు డాక్టర్ సి.ఓబుల్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ కారల్ మార్క్స్, ఏంగిల్స్ కలిసి క్యాపిటల్ గ్రంథాన్ని రాసి శ్రమ దోపిడీ రహిత సమాజ నిర్మాణం శాస్త్రీయంగానే ఆచరణాత్మకంగా సాధ్యమని, 'కార్మిక వర్గ రాజ్య నిర్మాణం' గతితార్కిక, చారిత్రిక భౌతిక వాద పరిణామాన్ని, ఆర్థిక శాస్త్రాన్ని, తాత్విక శాస్త్రంతో మేలవింపు చేసి రాసిన ఆచరణాత్మక మైనది శాస్త్రీయ సోషలిజం, కమ్యూనిజం అన్నారు. ఉమ్మడి ప్రయోజనాల పట్ల ప్రజలలో ప్రజా చైతన్యం కలిగించడమే లేనినిజమని చెప్పారు. చరిత్ర నిర్మాతలు ప్రజలేనని, మేధో సిద్ధాంతాన్ని ఆచరణ సాధ్యం చేసినది లెనిన్ అని కొనియాడారు. మానవజాతి పీడన విముక్తికి శాస్త్రీయ సిద్ధాంతం మార్క్సిజమే నని లెనిన్ నమ్మి, ఆచరించి, తొలి సోషలిస్టు రాజ్యం ఆయుర్భావం చేయటంలో విజయం సాధించారన్నారని అన్నారు. ప్రముఖ ప్రజా వైద్యులు డాక్టర్ సి.ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ లెనినిజం ఆచరణలో ఆయా దేశాల ప్రత్యేక భౌతిక పరిస్థితులకు, నిర్దిష్ట విశ్లేషణ, నిర్దిష్ట కార్యచరణతో, అర్థం చేసుకొని, అన్వయించుకుని, ఆచరిస్తే చైనాలో, వియత్నాంలో, క్యూబాలో, లావోస్లో , పేరులో , వెనిజులాలో అనేక లాటిన్ అమెరికా దేశాలలో పెట్టుబడిదారీ ఆర్థిక విధానానికి ప్రత్యామ్నాయ ఆర్థిక విధానం సోషలిస్టు ఆర్థిక వ్యవస్థలు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, సిపిఎం సీనియర్ నాయకులు బి.నారాయణ, హేతువాద సంఘం జిల్లా కార్యదర్శి సి.ఆర్.వి.ప్రసాద్, న్యూ డెమోక్రసీ జిల్లా కన్వీనర్ డబ్ల్యూ.రాము, ఆర్.ఎస్.పి. జిల్లా కార్యదర్శి కె.సుబ్బరాయుడు, ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా కన్వీనర్ జె.జయవర్ధన్, సిపిఐ (ఎం.ఎల్) లిబరేషన్ జిల్లా కన్వీనర్ జి.రమణయ్య, న్యూ డెమోక్రసీ-టు జిల్లా కన్వీనర్ యం.అంకన్న, రైతు స్వరాజ్య వేదిక నాయకులు శివారెడ్డి, ప్రముఖ న్యాయవాది అమీర్ పేరా, సాక్షి పత్రిక జర్నలిస్టు మహమ్మద్ బాష, సిపిఎం నగర కార్యదర్శి రామమోహన్, సిపిఐ నగర కార్యదర్శి వెంకటశివ, సాహితీ స్రవంతి జిల్లా కార్యదర్శి లెనిన్ ప్రసాద్ మాట్లాడారు.

జయాదిత్య న్యూరో కేర్‌లో అత్యాధునిక వైద్య సేవలు

- ప్రముఖ న్యూరో ఫిజిషియన్ డాక్టర్ వి.గణేష్

ప్రజాశక్తి - కడప అర్బన్

మాట్లాడుతున్న డాక్టట్ వి. గణేష్

నగరంలోని జయాదిత్య న్యూరో కేర్‌లో అన్ని రకాల న్యూరాలజీకి సంబంధించిన ఆరోగ్య సమస్యలకు అత్యాధునిక వైద్య సేవలు అందిస్తున్నట్లు ప్రముఖ న్యూరో ఫిజిషియన్ డాక్టర్ గణేష్ వల్లంపల్లి తెలిపారు. ఆదివారం నగరంలోని ద్వారకా నగర్‌లో ఉన్న జయాదిత్య న్యూరో కేర్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలోని ద్వారక నగర్‌లో ఉన్న జయాదిత్య న్యూరో కేర్ ను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆరేళ్లుగా తమను ఆదరిస్తున్న రాయలసీమ ప్రాంత ప్రజలకు కతజ్ఞతలు తెలిపారు. పక్షవాతం, మూర్ఛ వ్యాధి, తల నొప్పి, మూతి వంకర పోవడం, మెడ, నడుం నొప్పులు, వెన్నుపూస సమస్యలు, తిమ్మిర్లు, అరికాళ్ళ మంటలు తదితరాలకు నాణ్యమైన చికిత్సలు అందిస్తున్నామన్నారు. వణుకు, పార్కిన్ సోనిజం, తల తిరుగుట, తూలుట లాంటి వ్యాధులకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నా యన్నారు. అలాగే నరాల బలహీనత, నీరసం, మానసిక సమస్యలు, నిద్ర , చిన్న పిల్లల్లో ఎదుగుదల లోపం, కాళ్ళ లాగడం, గుంజడం లాంటి సమస్యలు ఉన్నవారు తమను సంప్రదించాలన్నారు. పక్షవాతం వచ్చిన 4 గంటల లోపు మెదడు రక్తనాళం లోని రక్తం గడ్డ కరిగించేందుకు ఐవీ త్రీంబోలైసిస్ సూది అందుబాటులో ఉందన్నారు. ఇన్ పేషెంట్, ఔట్ పేషెంట్, ప్రత్యేక ఏసి రూమ్ లు ఉన్నాయన్నారు. మూర్ఛ వ్యాధి నిర్ధారణ వీడియో ఈఈజీ, కంటి నరాల పరీక్షకు విఈపీ సౌకర్యాలు ఉన్నాయని వివరించారు. నరాల బలహీనత, తిమ్మిర్లు, మంటలకు సంబంధించి నరాల ప్రసరణ అధ్యయనాలు(ఎన్‌సిఎస్) చేస్తామని చెప్పారు. 24 గంటలు అత్యవసర వైద్య సేవలు, ఫిజియోథెరపీ, మెడికల్ ల్యాబ్, ఫార్మసీ సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు.. రాయలసీమ ప్రాంత ప్రజలకు నాణ్యమైన మెరుగైన న్యూరాలజీ వైద్య సేవలు అందించడమే తమ లక్ష్యమని చెప్పారు.ఇతర వివరాలకు జయాదిత్య న్యూరో కేర్,సెల్ 7995325152లో సంప్రదించాలని కోరారు.

ప్రశాంతంగా గ్రూప్- 1 పరీక్షలు

ప్రజాశక్తి - కడప

జిల్లాలో గ్రూప్-1 స్క్రీనింగ్ పరీక్ష ఎలాంటి అవాంతరాలకు తావులేకుండా ప్రశాంతంగా జరిగిందని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్-1 ఉద్యోగాల నియామకం కోసం ఆదివారం ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్లలో నిర్వహించిన స్క్రీనింగ్ టెస్టుకు సంబంధించి జిల్లాలోని 16 పరీక్షా కేంద్రాల్లో మొత్తం 9,754 మంది అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా ఉదయం సెషన్‌లో 6,003 మంది అభ్యర్థులతో హాజరు శాతం 61.54 శాతంగా నమోదైందని తెలిపారు. మధ్యాహ్నం సెషన్‌లో 9,754 మందికి గాను 5,972 మంది మాత్రమే పరీక్షకు హాజరయ్యారని దీంతో అభ్యర్థుల హాజరు శాతం 61.23 శాతంగా నమోదైందన్నారు. జిల్లాలోని అన్ని పరీక్ష కేంద్రాల్లో ఎలాంటి అవాంతరాలు లేకుండా పరీక్షలు ప్రశాంతంగా, సజావుగా జరిగాయని తెలిపారు.

దళితుల నిధులు పక్కదారి : టిడిపి

ప్రజాశక్తి - కడప అర్బన్

మాట్లాడుతున్న ఆమూరి బాలదాసు

దళిత వర్గాలకు ప్రతి ఏటా బడ్జెట్‌లో కేటాయించిన నిధులను సిఎం జగన్మోహన్‌రెడ్డి దారి మళ్లించారని టిడిపి జిల్లా అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు విమర్శించారు. ఆదివారం 26వ డివిజన్ మాసపేట శివ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలదాసు మాట్లాడుతూ దళిత వర్గాల నిధులను నవరత్నాలకు మళ్లించారని పేర్కొన్నారు. విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక దళిత నిరుద్యోగుల జీవితాలు అంధకారంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్‌సి కార్పొరేషన్ ద్వారా టిడిపి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు దళితులకు అండగా నిలిచాయని పేర్కొన్నారు. పేద ఉసురు సిఎంకు తగులుతుందని హెచ్చరించారు. టిడిపి అధికారంలోకి వచ్చి చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలంటే ఎన్నికల్లో కడప అసెంబ్లీ అభ్యర్థి మాధవిరెడ్డిని గెలిపించాలని పిలుపు నిచ్చారు. సమావేశంలో టిఎన్‌ఎస్‌ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాసపేట శివ, ఇన్‌ఛార్జి రాఘవ పాల్గొన్నారు.

ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకూ 'స్పందన' రద్దు

కడప : సాధారణ ఎన్నికలు -2024 సందర్భంగా ఈ నెల 18 నుంచి ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు 'స్పందన' అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ వి.విజయ్ రామరాజు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని పేర్కొన్నారు.

అభివృద్ధి సంక్షేమ ప్రదాతను ఆశీర్వదించండి

చెన్నూరు : కుల, మతాలు, పార్టీలకు అతీతంగా అభివృద్ధి సంక్షేమ పథకాలను అందించిన వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిని ఆదరించి ఆశీర్వదించాలని కమలాపురం శాసనసభ్యులు పోచంరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి తనయుడు, జడ్‌పిటిసి పోచం రెడ్డి నరేన్ రామాంజనేయులురెడ్డి అన్నారు, ఆదివారం మండలంలోని ముండ్లపల్లె, రాచినాయపల్లె గ్రామపంచాయతీలో ఇంటింటికి వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎన్నికల ప్రచారం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో ఏదైతే ప్రజలకు హామీ ఇచ్చారో అవన్నీ కూడా నెరవేర్చారని చెప్పారు. కార్యక్రమంలో వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మ రాజేంద్ర ప్రసాద్ రెడ్డి, టిటిడి బోర్డు మెంబర్ మా సీమ బాబు, సర్పంచ్ లు అల్లాడు పాండు రంగారెడ్డి, ఎంపిపీ చీర్ల సురేష్ యాదవ్, జి ఎన్ భాస్కర్ రెడ్డి, రాష్ట్ర అటవీ శాఖ డైరెక్టర్ శ్రీ లక్ష్మి, ప్రదీప్ రెడ్డి, టిఎన్ మహేష్ రెడ్డి, వైసిపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

జిల్లా ఎన్నికల కంట్రోల్ రూమ్ అధికారిగా కమిషనర్

కడప: జిల్లా ఎన్నికల కంట్రోల్ రూమ్ అధికారిగా నగరపాలక సంస్థ కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్‌ను నియమించినట్టు జి కలెక్టర్ విజయరామరాజు తెలిపారు.త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో కడప కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.రాజకీయ పార్టీల నేతలు 08562 315672కు ఫిర్యాదు చేయవచ్చన్నారు. వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు.

ఎన్నికల నియమావళిని తప్పక పాటించాలి

జిల్లా ఎన్నికల అధికారి వి.విజయ్ రామరాజు

సమావేశంలో మాట్లాడుతున్న ఎన్నికల అధికారి విజయ్‌రామరాజు

ప్రజాశక్తి - కడప

సాధారణ, పార్లమెంట్, 2024 ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ఎన్నికల నియమావళిని తూచా తప్పక పాటించి సహకారం అందించాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వి.విజయ్ రామరాజు రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. ఆదివారం స్థానిక కలెక్టరేట్ లోని బోర్డ్ మీటింగ్ హాలులో ఎన్నికల నిర్వహణ సన్నద్ధతపై అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశానికి కలెక్టర్‌తోపాటు జెసి గణేష్‌కుమార్, కమిషనర్, డిఆర్‌ఒ గంగాధర్‌గౌడ్, అసిస్టెంట్ కలెక్టర్లు మౌర్య భరద్వాజ్, ప్రత్యూష హాజరయ్యారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ త్వరలో జరుగనున్న సాధారణ ఎన్నికలు అత్యంత ప్రాధాన్యతతో కూడినవన్నారు. ఎన్నికల నిర్వహణలో అధికారుల పాత్ర ఎంతవుందో రాజకీయ పార్టీల నుంచి కూడా అంతే సహకారం అవసరమని చెప్పారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిందని పార్టీలకు సంబంధించిన గుర్తులు, రాజకీయ పార్టీల నేపథ్యం ఉన్న వ్యక్తులకుసంబందించిన ఫొటోలను అన్ని కార్యాలయాలు, ప్రైవేటు, పబ్లిక్ ప్రదేశాలలో పూర్తిగా ఎన్నికల నిబంధనల మేరకు తొలగించాలన్నారు. ఎన్నికల విధి నిర్వహణలో రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు ప్రతి అంశాన్ని సూక్ష్మ దృష్టితో పరిశీలిస్తూ చిత్తశుద్ధితో, భాధ్యతాయుతంగా నిర్వహిస్తామన్నారు. మాస్టర్ ట్రైనర్లు పోలింగ్ అధికారులకు పూర్తి స్థాయిలో శిక్షణ కూడా ఇచ్చామని చెప్పారు. సమస్యాత్మక పోలింగ్ స్టేషన్‌గా గుర్తింపబడిన ప్రతి కేంద్రంలో రెండు వెబ్ కామ్స్, మైక్రో అబ్జర్వర్ ను నియమించామని తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల మేరకు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాల్సి ఉంటుందని, ఎన్నికల కమిషన్ ఆదేశాలకు అనుగుణంగా ఎన్నికల సిబ్బంది తమ విధులను నిర్వర్తించాల్సి ఉంటుందన్నారు. ఓటర్ల జాబితాలో సవరణలు మార్పులు చేర్పులకు సంబంధించి క్షేత్రస్థాయిలో పారదర్శకంగా పరిశీలన నిర్వహించామని చెప్పారు. ఇప్పటికే డెత్, డూప్లికేట్ ఓటర్లను జాబితా నుండి వందశాతం తొలగించామని పేర్కొన్నారు. ప్రస్తుతం కేవలం సాంకేతిక తప్పిదాల వల్ల ఓటర్ల పేర్లు తప్పుగా ప్రచురితమైన 90 మంది అభ్యర్థనలను ఇఆర్‌ఒలు, ఎఇఆర్‌ఒలు క్షేత్ర స్థాయిలో పరిశీలించి సవరించామన్నారు. తుది జాబితా పరంగా జిల్లాలో మొత్తం 1941 పోలింగ్ స్టేషన్లు ఉండగా అభ్యంతరాలు, అభ్యర్థనలను స్వీకరించి సవరణలు పూర్తి చేయగా ప్రస్తుతం జిల్లాలో పోలింగ్ స్టేషన్ల సంఖ్య 1963కు చేరిందన్నాను. ఎన్నికల ప్రక్రియకు సంబంధించి ఎలాంటి విధులను కూడా సచివాలయ పరిధిలోని వాలంటీర్లకు అప్పజెప్పడం లేదని, ఎక్కడైనా ఎన్నికల విధులకు పరోక్షంగా వాలంటీర్లు సహకరిస్తున్నారనే విషయం తమ దృష్టికి వస్తే శాఖా పరమైన చర్యలు కచ్చితంగా తీసుకుంటామని తెలిపారు. సభలు, సమావేశాలు, వాహనాలు అన్ని ముందస్తు అనుమతి పొందాలని అన్నారు. ఎన్నికల నేపథ్యంలో ప్రతి అభ్యర్థి, రాజకీయ పార్టీ ప్రతినిధి ప్రశాంత వాతావరణానికి ఎలాంటి భంగం వాటిల్లకుండా ప్రవర్తించాలన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గాలకు చెందిన ఆర్‌ఒలు, డిఐఒ విజయ్ కుమార్, హెచ్ సెక్షన్ సూపరింటెండెంట్ ధనుంజయ, అన్ని రాజకీయ పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

కట్టుదిట్టం చేయాలి : సిఎస్

ప్రజాశక్తి - కడప

సాధారణ ఎన్నికల షెడ్యూల్ ప్రకటన నేప థ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా జిల్లా ఎన్నికల అధికారులైన కలెక్టర్లను ఆదేశించారు. ఆదివారం విజ యవాడ రాష్ట్ర ఎన్నికల కార్యాలయం నుంచి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ఎన్నికల నోటిఫికేషన్ తర్వాత తీసుకున్న చర్యల గురించి జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా మీనా మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూల్ వెలువడిన 24 గంటలలోగా ప్రభుత్వ ఆస్తులపై గల అన్ని రకాల వాల్ రైటింగులు, పోస్టర్లు, కటౌట్లు, హోర్డింగులు, బ్యానర్లు, జెండాలు వంటివన్నీ ఇప్పటికే తొలగించి ఉండాలని, అలాగే వివిధ పబ్లిక్ ఆస్తులైన బహిరంగ ప్రదేశాలు, బస్ స్టాండ్‌లు, రైల్వే స్టేషన్లు, రైల్వే, రోడ్డు వంతెనలు, ప్రభుత్వ బస్సులు, విద్యుత్ స్తంభాలు, మున్సిపల్ సమావేశ ప్రదేశాల్లోని అన్ని రకాల రాజకీయ పరమైన ప్రకటనలు, గోడపై రాతలు, పోస్టర్లు, కటౌట్లను వెంటనే తొలగించాలని ఆదేశించారు. సి-విజిల్ మానిటరింగ్, ఫిర్యాదుల సత్వర పరిష్కరం, వార్తాపత్రికల లోని ప్రధాన ఫిర్యాదులు, 24 గంటల్లో తీసుకున్న చర్యలు, ఫిర్యాదుల నిర్వహణ అప్లికేషన్, నివేదిక నిర్వహణ, వాటి స్థితి నివేదికలను ఎప్పటికప్పుడు తెలియ జేయాలన్నారు. కోర్టు కేసులు ఏవైనా ఉంటే నిర్లక్ష్యం చూపరాదని, వాలంటీర్లకు సంబందించిన విధులపై ఒకట్రెండు రోజుల్లో స్పష్టత వస్తుందని వివరించారు. రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ఆదేశానుసారం జిల్లాలో అన్ని ఏర్పాట్లు చేశామ న్నారు. ఎప్పటికప్పుడూ నివేదికలు సమర్పిం చామని పేర్కొన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌కు కలెక్టోరేట్ బోర్డ్ మీటింగ్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారితో పాటు జాయింట్ కలెక్టర్ గణేష్‌కుమార్, నగర కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్‌చంద్, డిఆర్‌ఒ గంగాధర్ గౌడ్, అసిస్టెంట్ కలెక్టర్లు మౌర్య భరద్వాజ్, ప్రత్యూష, ఆర్‌ఒలు పాల్గొన్నారు.

ప్రచార హోర్డింగ్‌లు, పోస్టర్లు తొలగింపు

ప్రజాశక్తి-చెన్నూరు

పార్లమెంటు శాసనసభ ఎలక్షన్ కోడ్ శనివారం సాయంత్రం ప్రకటించడంతో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి. ముఖేష్ కుమార్ మీనా, జిల్లా ప్రధాన ఎన్నికల అధికారి వి. విజయ్ రామరాజు ఆదేశం ప్రకారం మండల కేంద్రమైన చెన్నూరు తోపాటు మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు. గ్రామపంచాయతీ కార్యాలయాలు. గ్రామ సచివాలయాలు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంబంధించిన చిత్రాలు. కార్యాలయాల వద్ద ప్రచార హోర్డింగ్‌లు, కటౌట్లు, బ్యానర్లు తొలగించేందుకు ఎంపిడిఒ సుబ్రహ్మణ్యం శర్మ. మండల తహశీల్దార్ ప్రకాష్ బాబు. చెన్నూరు సిఐ పార్థసారథి, చెన్నూరు గ్రామపంచాయతీ కార్యదర్శి. రామసుబ్బారెడ్డి చర్యలు చేపట్టారు. శనివారం రాత్రి నుంచి ఆదివారం మధ్యాహ్నం వరకు తొలగింపు చర్యలు తీసుకున్నారు. ఇంటింటికి చౌక దుకాణాల ద్వారా బియ్యం సరఫరా చేసే వాహనాలకు కూడా స్టిక్కర్లు తొలగించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రభుత్వ ప్రచారాలకు సంబంధించిన వాటిని తొలగించారు. ఆదివారం సెలవు రోజు అయినప్పటికీ అధికారులు సచివాలయ ఉద్యోగులు సిబ్బంది హాజరై తొలగింపు చర్యలు తీసుకున్నారు.

ప్రజా సంక్షేమమే పార్టీ లక్ష్యం

- జాతీయ ప్రధాన కార్యదర్శి పద్మాకర్ ఐజాక్

ప్రజాశక్తి - కడప అర్బన్

సమావేశంలో మాట్లాడుతున్న పద్మాకర్ ఐజాక్

ప్రజా సంక్షేమమే నేషనల్ ప్రజా కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని సౌత్ ఇండియా ఇన్‌ఛార్జి, జాతీయ ప్రధాన కార్యదర్శి పద్మాకర్ ఐజాక్ అన్నారు. ఆదివారం జియోన్ పాఠశాలలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2017లో రైతులు, యువత కోసం పార్టీని స్థాపించామని పేర్కొన్నారు. ప్రజల పట్ల తల్లి పాత్ర పోషించి ఉచిత విద్య, వైద్యం, ప్రభుత్వ ఉద్యోగం అందేలా చూస్తామని చెప్పారు. వ్యవసాయం యువత చేయిస్తామన్నారు. మన మేధుస్సును మనదేశంలో ఉపయోగించుకునేలా చేస్తామని పేర్కొన్నారు. తాను పులివెందుల, పిఠాపురం, కుప్పంలో పోటీ చేస్తున్నాని తెలిపారు. పేద ప్రజలకు మేలు చేయడమే తమ పార్టీ లక్ష్యమన్నారు. మద్యపాన నిషేధం చేస్తామని చెప్పారు. ప్రస్తుత పార్టీలు ఎన్నికలను డబ్బుమయం చేశాయని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో సుబ్బరాయుడు, జరీనా పాల్గొన్నారు.

ఓటును వినియోగించుకోవాలి

ప్రజాశక్తి - కడప అర్బన్

ప్రజలు ఓటును వినియోగించుకోవాలని వక్తలు పిలుపు నిచ్చారు. ఆదివారం బ్లడ్ 2 లివ్ వ్యవస్థాపకులు పట్టుపోగుల పవన్ కుమార్ ఆధ్వర్యంలో ఐఎంఎ హాలులో 'నా ఓటు - నా హక్కు' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఓటుకు నోటు తీసుకోకుండా నాయకున్ని ఎన్నుకోవాలని కోరారు. సమాజాన్ని బాగు చేసే ప్రయత్నంలో ఒక అడుగు ముందుకు వేశామని పేర్కొన్నారు. కార్యక్రమంలో యోగా గురువు సిద్దయ్య, సైకాలజిస్ట్ సునీత, డాక్టర్ రంగనాథ్‌రెడ్డి, ఖాజీ ఖదీర్, తాజుద్దీన్, రమేష్, మద్దిలేటి, మల్లికార్జున, నిత్య, సుధాకర్, శివశంకర్‌రెడ్డి, కృష్ణతేజ, రవితేజ యాదవ్, హర్షద్, గణేష్, రామాంజనేయులు, రామాంజనేయరెడ్డి, పలువురు వక్తలు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న వక్తలు

జగన్ మళ్లీ సిఎం కావడం తథ్యం

ప్రజాశక్తి - కడప

మాట్లాడుతున్న వైసిపి గల్ఫ్, కువైట్ కన్వీనర్లు బి హెచ్. ఇలియాస్ ముమ్మడి బాలిరెడ్డి

త్వరలో నిర్వహించబోయే సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి విజయం సాధించి వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం తథ్యం అని గల్ఫ్, కువైట్ కన్వీనర్లు బిహెచ్. ఇలియాస్, ముమ్మడి బాలిరెడ్డి అన్నారు. పర్వానియాలో ఉన్న నౌషాద్ హోటల్‌లో ఆదివారం వైసిపి కువైట్ నూతన కమిటీ సభ్యులకు పార్టీ కండువాలు వేసి పరిచర్య కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2014లో ఎన్నికల ప్రచారంలో సుమారు 6 వందల ఉచిత హామీలు ఇచ్చిన చంద్రబాబు ఒక్కటి నెరవేర్చలేదు, ప్రశ్నించడానికి పార్టీ పెట్టిన పవన్ కళ్యాణ్ నాలుగేళ్లల్లో ఒకసారి కూడా ప్రశ్నించలేదని అని అన్నారు. ఈ మూడు పార్టీలపై ప్రజలకు నమ్మకం లేదని పేర్కొన్నారు. 2019లో వైసిపి అధికారంలో వచ్చిన తర్వాత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలే కాక చెప్పనివి ఎన్నో సంక్షేమ పథకాలను వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేశారని తెలిపారు. టిడిపి, జనసేన, బిజెపి 2014 మాదిరిగానే ఇప్పుడూ గెలుస్తామనే ఊహల్లో ఉన్నారని ఎన్ని పార్టీలు కలిసి వచ్చిన విజయం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీదేనని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కార్యక్రమంలో గల్ఫ్ సలహాదారులు ఎం.వి. నరసారెడ్డి, గల్ఫ్ కోర్ కమిటీ సభ్యులు గౌస్ బాషా, కువైట్ కో - కన్వీనర్లు మన్నూరు చంద్రశేఖర్ రెడ్డి, ఆకుమర్తి లాజరాస్, షేక్ షా హుస్సేన్, గవర్నింగ్ కౌన్సిల్ సభ్యులు ఎస్. లక్ష్మి ప్రసాద్, షేక్, రహమతుల్లా, బి. ఎన్. సింహా, ఎ. బాలకృష్ణ రెడ్డి, గోవిందు రాజు, అప్సర్ అలీ, పి. ప్రభాకర్ యాదవ్, మహబూబ్ బాషా, చల్లా అమర్నాథ్ రెడ్డి, సయ్యద్ ఇమ్రాన్, ఆబూతురాబ్, సయ్యద్ సలీం, పాటూరు వాసు, సుబ్బారావు,కల్లూరు వాసుదేవ రెడ్డి,పోలి గంగిరెడ్డి, మరియు కమిటీ సభ్యులు వై.యస్. కుటుంబ అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ ఆర్‌టిసి ఆర్ఎం

ప్రజాశక్తి - కడప అర్బన్

డయల్ యువర్ జిల్లా ప్రజా రవాణా అధికారి (ఆర్ఎం) కార్యక్రమం సోమవారం సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రజా రవాణా అధికారి పి.గోపాల్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రయాణికులు సమస్యలు, సూచనలు, సలహాలు 9959225848కు ఫోన్ చేయవచ్చని తెలిపారు. అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

సిపిఎం నుంచి ఓబులేసు బహిష్కరణ

ప్రజాశక్తి - కడప అర్బన్

సిపిఎం నుంచి నగర కమిటీ సభ్యుడిగా ఉన్న డి.ఎం.ఓబులేసును బహిష్కరించినట్లు నగర అధ్యక్షులు రామమోహన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పార్టీ నిర్ణయాలను దిక్కరించడం, క్రమశిక్షణ పాటించకపోవడం వల్ల పార్టీ ఈ నిర్ణయం తీసుకుందని తెలిపారు.

రంజాన్ వేళలు

ఇఫ్తార్	షహారీ
సోమవారం (సా)	మంగళవారం (ఉ)
6.30	5.05

ఎమ్మెల్యే రఘురామిరెడ్డిని సన్మానిస్తున్న చియ్యపాడు వైసిపి నాయకులు

రఘురామిరెడ్డికి టికెట్ ఇవ్వడం శుభపరిణామం

ప్రజాశక్తి - చాపాడు

మైదుకూరు ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డిని చియ్యపాడు గ్రామానికి చెందిన కాత్యాయని కన్స్ట్రక్షన్ ఎండి, వైసిపి నాయకులు పివి రమణారెడ్డి సన్మానించారు. ప్రొద్దుటూరులోని ఎమ్మెల్యే తన స్వగృహంలో ఆదివారం కలిశారు. ఈ సందర్భంగా పివిఆర్ఆర్ మాట్లాడుతూ వైసిపి మైదుకూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎస్.రఘురామిరెడ్డిని పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రకటించడంతో సంతోషంగా ఉందన్నారు. రఘురామిరెడ్డి ఎమ్మెల్యేగా హ్యాట్రిక్ సాధిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. సౌమ్యుడు, సీనియర్ రాజకీయ నాయకులు రఘురామిరెడ్డికి టికెట్ కేటాయించడం వైసిపికి శుభపరిణామం అన్నారు. చియ్యపాడు చెన్నకేశవ స్వామి దేవస్థానం చైర్మెన్ ఎం నిరంజన్‌రెడ్డిని రెండవ సారి చైర్మన్‌గా నియమించినందుకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త ఎస్.నాగిరెడ్డి, ఎంపిటిసి సుబ్బరామిరెడ్డి, నిరంజన్‌రెడ్డి, రాజేంద్రనాథ్‌రెడ్డి, శివప్రసాద్ పాల్గొన్నారు.

టిడిపి నుంచి వైసిపిలో చేరిక

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలోని వెంగన్నగారి పల్లెలో టిడిపి నుంచి పలువురు వైసిపిలో చేరారు. వారం క్రితం టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి పుట్టా సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో ఈ గ్రామంలో పలువురు టిడిపిలో చేరారు. ఆదివారం ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలోని 35 కుటుంబాల్లో 32 కుటుంబాలు అందరూ ఐకమత్యంతో మళ్లీ వైసిపిలో చేరారు.

పార్టీలో చేరినవారితో ఎస్.రఘురామిరెడ్డి

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామన్నారు. గ్రామంలో పెండింగ్‌లో ఉన్న రోడ్లను, శ్మశానాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. గ్రామం ఐక్యంగా వైసిపికి మద్దతు తెలపడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా డి.రామసుబ్బారెడ్డి, ఎల్లారెడ్డి, కొండారెడ్డి, నడిపి ఎల్లారెడ్డి, వెంకట సుబ్బారెడ్డి, రామచంద్రారెడ్డి, రామాంజనేయులు రెడ్డి, శివారెడ్డి ఆధ్వర్యంలో వైసిపి కండువాలు వేసుకున్నారు. కార్యక్రమంలో వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త ఎస్.నాగిరెడ్డి, ఎంపిపి టి.లక్ష్మమయ్య, వైసిపి మండల కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డి, జేఏసీ మండల కన్వీనర్ రామ్మోహన్‌రెడ్డి, వైసిపి నాయకులు నారాయణరెడ్డి, వినయ్‌కుమార్ రెడ్డి, సురేష్‌రెడ్డి, కిశోర్‌కుమార్ రెడ్డి, శ్రీను వాసులరెడ్డి, ప్రసాద్‌రెడ్డి, అన్నవరం సర్పంచ్ పీరయ్య, ఉప సర్పంచ్ పవన్ కుమార్‌రెడ్డి, జయరామిరెడ్డి, జయ సుబ్బారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పార్టీలు, కులాలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు

ప్రజాశక్తి - చక్రాయపేట

ఇంటింటి ప్రచారంలో వైఎస్ కొండారెడ్డి

పార్టీలు, కులాలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిదేనని వైసిపి మండల ఇన్చార్జి వైఎస్ కొండారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం అద్దాలమర్రి గ్రామంలో గడపగడపకూ మనప్రభుత్వం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆయన మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో ఇచ్చిన హామీల కంటే రెట్టింపుగా పథకాలు అందజేశారన్నారు. విద్యతోపాటు నవరత్న పథకాలు ప్రతి ఇంటికి అందించారన్నారు. మళ్లీ ప్రభుత్వ పథకాలు అందించాలంటే జగన్ మోహన్‌రెడ్డితోనే సాధ్యమవుతుందన్నారు. ఈ విషయాన్ని ప్రతి ఒక్క ఓటరు గమనించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో అద్దాలమర్రి గ్రామ సర్పంచ్ మల్లికార్జున్‌రెడ్డితోపాటు పలువురు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఫ్లెక్సీ, బోర్డులు తొలగింపు

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో పులివెందుల పట్టణంలో ఉన్న రాజకీయ నాయకుల ఫ్లెక్సీలు, బోర్డులను మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు కార్మికులు ఆదివారం తొలగించారు. పట్టణంలోని ప్రధాన కూడలిలో పలు పార్టీల నాయకులు ఫ్లెక్సీలు, బోర్డులను తొలగించారు.

క్రమశిక్షణతో ఉన్నత స్థాయికి

ప్రజాశక్తి - సింహాద్రిపురం

క్రమశిక్షణ కలిగిన ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి తప్పనిసరిగా చేరుకుంటారని అనంతపురానికి చెందిన శ్రీ సత్యసాయి యూనివర్సిటీ హ్యూమన్ ఎక్సలెన్సు అండ్ యోగ కో-ఆర్డినేటర్ హనుమంత్ రెడ్డి పేర్కొన్నారు. సింహాద్రిపురంలోని శ్రీ వెంకటేశ్వర ఆలయంలో ఆదివారం ఆయన విద్యార్థులకు భగవద్గీత సత్సంగం, క్రమశిక్షణపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ధర్మవరానికి చెందిన గుర్రం వేణుగోపాల్, సంజీవరెడ్డి, మీడియా ఇంచార్జి యాగంటి బాలకృష్ణారెడ్డి, పప్పూరు నరసింహులు పాల్గొన్నారు.

బాలుర పాఠశాలకు రూ.50 వేలు వితరణ

ప్రజాశక్తి - వేంపల్లె

తలిశెట్టి సుబ్రహ్మణ్యం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి డాక్టర్ సింగం రామలింగారెడ్డి ఆ పాఠశాలకి రూ.50వేలు వితరణ చేశారని ప్రధానోపాధ్యాయురాలు శివ మునెమ్మ తెలిపారు. 1959-60 పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన సింగం రామలింగారెడ్డి ప్రొద్దుటూరు పట్టణంలో ప్రముఖ వైద్యులుగా సేవలు అందించారు. ప్రస్తుతం ఆయన కుమారుడు సింగం భాస్కర్ రెడ్డి కూడా కార్డియాలజిస్ట్‌గా వైద్య సేవలు అందిస్తున్నారు. విద్య నేర్పిన పాఠశాలకు ఏదైనా చేయాలనే సంకల్పంతో రామలింగారెడ్డి ముందుకు వచ్చి ఆర్థిక సహాయం చేయడంతో పాఠశాల ఉపాధ్యాయులు దాతను అభినందించారు. విరాళాన్ని పాఠశాల పేరు మీద ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు. ప్రతి ఏడాది వచ్చే వడ్డీతో ఫిబ్రవరిలో జరిగే పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమానికి వాడుకోవాలని కోరినట్లు ప్రధానోపాధ్యాయురాలు శివమునెమ్మ తెలిపారు.

రంజాన్ తోఫా పంపిణీ

ప్రజాశక్తి - ముద్దనూరు

స్థానిక సాయినగర్ కాలనీలో మహమ్మదీయ మసీదులో ఆదివారం కడప ఇస్లామిక్ వెల్ఫేర్ సొసైటీ వారు 60 ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా అందజేశారు. కార్యక్రమంలో కడప ఇస్లామిక్ వెల్ఫేర్ సొసైటీ బాబు భాయ్, సభ్యులు, ముద్దనూరు మహమ్మదీయ మజీద్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మే ఐ హెల్ప్ యూ ఆధ్వర్యంలో అనాథ మృతదేహానికి అంతిమ సంస్కారం

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

అనాథ మృతదేహానికి ఆదివారం మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యులు అంతిమ సంస్కారం నిర్వహించారు. స్థానిక శ్రీరాంనగర్ వీధిలో నివాసముండే ఉట్టి రఘు (60) అనారోగ్యంతో మృతి చెందగా.. అంత్యక్రియలకు ఎవరూ ముందుకు రాలేదు. సమాచారాన్ని ఫౌండేషన్ చైర్మన్ లక్షణ్‌మోరేకు అందించారు. వెంటనే ఆయన స్పందించి అంతియ సంస్కరణలు నిర్వహించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సిఇఒ మల్లికార్జున, కోశాధికారి భార్గవ్‌సాయి పాల్గొన్నారు.

మురుగు కాలువలు ఉన్నా.. ప్రయోజనం ఏదన్నా..!

ఏళ్లు గడుస్తున్నా పూడిక తీయని వైనం-పట్టని అధికారులు

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

నగర పంచాయతీ పరిధిలో సుందరయ్య నగర్, ఇందిరా కాలనీల్లో లక్షల రూపాయలు ఖర్చు చేసి నిర్మించిన మురుగు కాలువలు ఉన్నప్పటికీ.. వాటి వల్ల ప్రజలకు ఎలాంటి ప్రయోజనం శూన్యం. 2016-17లో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో పట్టణంలోని సుందరయ్య నగర్, ఇందిరా కాలనీలో డ్రయినేజీ వ్యవస్థ కోసం నూతన కాలువలు నిర్మించారు. అప్పటినుండి ఇప్పటివరకు దాదాపు ఏడేళ్లుగా పూడికలు కూడా తీయలేదంటే అధికారుల పనితీరు అర్థం అవుతోంది. పట్టణంలో ఎక్కడా కూడా మురుగు కాలువలు లేక ఇళ్లలోని మురుగునీరు, వర్షపు నీరు రోడ్లపై పారుతోంది. సుందరయ్య నగర్, ఇందిరా కాలనీలో కాలువలు ఉన్నాయే తప్ప.. అందులో మురుగునీరు పారే పరిస్థితి లేదు. స్థానిక ప్రజలు పలుచోట్ల తమ ఇళ్ల వద్ద మురుగు కాలువలు పూడ్చారు. ఈ పరిస్థితుల్లో నీరు నిల్వ ఉండి దుర్గంధం వెదజల్లుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. అధికారులు మురుగు కాలువల్లోని పూడికలు తీయకపోవడంతో మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తున్నాయని, దాని కారణంగానే కాలువలను పూడ్చాల్సి వచ్చిందని స్థానిక ప్రజలు చెబుతున్నారు. అధికారుల నిర్లక్ష్యంతోనే మురుగు కాలువలు ఉన్నప్పటికీ ప్రయోజనం లేదని స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సుందరయ్య నగర్‌లోని ప్రధాన కాలువలపై కప్పులు వేయకపోవడంతో పలుచోట్ల చెత్త, వ్యర్థాలతో పూడిపోయాయని స్థానికులు పేర్కొన్నారు. మురుగు కాలువల్లో నిల్వ ఉన్న నీరు దుర్వాసన వెదజల్లుతూ, ప్రజల ఆరోగ్యాలపై ప్రభావం చూపుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రజల ఆరోగ్యాలపై శ్రద్ధ వహించి మురుగు కాలవల్లోని పూడికలను తొలగించి, మురుగునీరు సజావుగా పారేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు అధికారులను కోరుతున్నారు.

సుందరయ్య నగర్‌లో చెత్తతో పూడిపోయిన మురుగు కాలువ

ఇందిరా నగర్‌లో పూడిపోయిన మురుగు కాలువ

'పది' పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి

పరీక్ష కేంద్రంలో రోల్ నెంబర్లు ఇస్తున్న అధికారులు

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

10వ తరగతి పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు ఎంఇఒ శివప్రసాద్ తెలిపారు. మండలంలోని పరీక్ష కేంద్రాలను ఆదివారం ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. మండల వ్యాప్తంగా పదవ తరగతి పరీక్షలకు అయిదు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. రెగ్యులర్ 818 మంది, ప్రయివేట్ విద్యార్థులు 243 మంది హాజరవుతున్నట్లు తెలిపారు. విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు అరగంట ముందుగా చేరుకోవాలని సూచించారు. పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు తాగునీరు, టాయిలెట్లు, బల్లలు, ఫ్యాన్లు, మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షలకు సంబంధించి ప్రత్యేక అధికారి కృష్ణారెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి అనురాధ పరీక్ష కేంద్రాలను పర్యవేక్షిస్తారని ఆయన తెలిపారు. **మైదుకూరు :** 2023-24 విద్యా సంవత్సరం పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఆ మేరకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు ఎంఇఒ టిఎం పద్మలత తెలిపారు. మండల వ్యాప్తంగా 1,260 మంది విద్యార్థులు హాజరుకానున్నట్లు తెలిపారు. జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాల, శ్రీ వేదవ్యాస ఉన్నత పాఠశాల, సెయింట్ జోసెఫ్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల, వాసవి ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల, విఆర్ జూనియర్ కళాశాలలో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొత్తం 7 సెంటర్లలో 64 మంది ఇన్విజిలేటర్లలతో పరీక్షలు నిర్వహించనున్నారు. **ముద్దనూరు :** ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలకు చెందిన 329 మంది విద్యార్థులు పది పరీక్షలు రాయనున్నట్లు ఎంఇఒ నాగేశ్వర్ నాయక్ తెలిపారు. ఉప్పలూరు, యామవరం, రాజులగురువాయపల్లె, ముద్దనూరు బాల బాలికోన్నత పాఠశాల, మూడు ప్రయివేటు పాఠశాలల విద్యార్థులు పరీక్ష రాయ నున్నట్లు చెప్పారు. మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రంలో 169 మంది, బాలికల ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రంలో 160 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నట్లు ఎంఇఒ చెప్పారు. అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేశామన్నారు. **సింహాద్రిపురం :** పదవ తరగతి పరీక్షలకు సంబంధించి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంఇఒ శ్రీనివాసులు తెలిపారు. సింహాద్రిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నిడువెలగల సమీపంలోని కస్తూరిబా పాఠశాలలో సెంటర్లను ఏర్పాటు చేశామన్నారు. మండల వ్యాప్తంగా 304 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు.

జమ్మలమడుగు వైఎస్ కుటుంబానికి కంచుకోట

వైసిపి సీనియర్ నేత వల్లంబాయి హృషికేశవరెడ్డి

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

జమ్మలమడుగు నియోజకవర్గం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కుటుంబానికి కంచుకోట అని వైసిపి సీనియర్ నేత వల్లంబాయి హృషికేశవరెడ్డి అన్నారు. ఆదివారం ఆయన 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ వైఎస్, ఆయన కుమారుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఇద్దరూ జమ్మలమడుగు క్యాంబెల్ వైద్యశాలలో జన్మించా రన్నారు. ఈ గడ్డపై పుట్టిన మన నేతలు రాష్ట్రంలో అత్యధిక ప్రజాదరణ పాలకులుగా పిలువబడ్డారన్నారు. వైఎస్ మరణించకుంటే జమ్మలమడుగు బ్రాహ్మణి ఉక్కు పరిశ్రమతో నేడు ప్రజ్వరిల్లుతూ ఉండేదన్నారు. 2019 ఎన్నికల్లో జగన్ మోహన్‌రెడ్డి 151 స్థానాల్లో విజయం సాధించి దిగ్విజయంగా పాలించారన్నారు. పేద, బడుగు బలహీన వర్గాలకు ప్రభుత్వం నుంచి నేరుగా ఒక రూపాయి అందిందంటే అది జగనన్న ప్రభుత్వంలోనే అని గర్వంగా చెప్పవచ్చన్నారు. 2004 నుంచి 2019 వరకు రాజశేఖర్‌రెడ్డి ఆయన తనయుడు పెట్టిన వారే జమ్మలమడుగులో గెలుస్తున్నారని, అదే కోవలో 2024 ఎన్నికలలో కూడా ముఖ్యమంత్రి జగన్ మళ్లీ డాక్టర్ మూలే సుధీర్‌రెడ్డిని నియమించారన్నారు. జమ్మలమడుగు నియోజకవర్గంలో ఉక్కు పరిశ్రమ పూర్తి కావాలన్నా.. గండికోట పర్యాటకంగా అభివృద్ధి చెందాలన్నా, మళ్లీ ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందాలన్నా జమ్మలమడుగు ఎమ్మెల్యేగా డాక్టర్ సుధీర్‌రెడ్డిని, కడప ఎంపీగా వైఎస్ అవినాష్ రెడ్డిని గెలి పించాలని ఆయన కోరారు. ఓటర్లు ఆలోచించి మే 13న తమకుండే రెండు ఓట్లను వైసిపి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని హృషికేశవరెడ్డి కోరారు.

సిఎం జగన్, ఎంపీ అవినాష్‌తో హృషికేశవరెడ్డి (ఫైల్‌ఫొటో)

మీటర్ రీడర్ల సమస్యను పరిష్కరించాలి

మీటర్ రీడర్ల కమిటీ సభ్యులతో సిఐటియు నాయకులు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

విద్యుత్‌శాఖలో పనిచేస్తున్న మీటర్ రీడర్ల సమస్యను పరిష్కరించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి సత్యనారాయణ, సిఐటియు కార్యదర్శి విజయకుమార్ కోరారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో ఆదివారం మీటర్ రీడర్ల నూతన కమిటీ ఎన్నిక అనంతరం వారు మాట్లాడుతూ.. రెండో నెల జరుగుతున్న మీటర్ రీడర్లకు ఇంతవరకు వేతనాలు ఇవ్వలేదన్నారు. వేతనం కూడా పీస్‌రేట్ ప్రకారం ఇస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి అతి తక్కువ ధర ఇస్తూ కాంట్రాక్టర్లు, అధికారులు పంచుకుంటున్నారని ఆరోపించారు. తొమ్మిది రోజుల్లో చేయాల్సిన బిల్లులను ఆరు రోజుల్లో చేయమని వత్తిడి చేస్తున్నారన్నారు. ఎండలు విపరీతంగా ఉన్న పరిస్థితుల్లో ఏదైనా ప్రమాదం జరిగితే కాంట్రాక్టర్ బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. 11రోజులు బిల్డింగ్ డేట్స్ ఇస్తూ ఎస్క్రో ద్వారా జీతాలు చెల్లించమని అధికారుల ఆదేశాన్ని వెంటనే అమలు చేయాలన్నారు. ఇవ్వాల్సిన జీతాల్లో కాంట్రాక్టర్లు లక్షల రూపాయలు కొల్లగొడుతున్నారని, రాబోయే రోజుల్లో జిల్లా వ్యాప్తంగా మీటర్ రీడర్ల నందరిని కలుపుకొని సియండి కార్యాలయం ముట్టడి చేస్తామన్నారు. నూతన కమిటీ అధ్యక్షులుగా ప్రసన్నకుమార్ (చిన్న), ప్రధాన కార్యదర్శిగా బాలసుబ్బయ్య, కోశాధికారిగా సుబ్బారావు, ఉపాధ్యక్షులుగా ఓబులేసు, సుదాకర్, కిరణ్, సహాయ కార్యదర్శిగా గోపాల్‌రెడ్డి, కార్యదర్శులుగా సుబ్బరాయుడు, శివప్రసాద్, కమిటీ సభ్యులుగా సురేష్‌కృష్ణ, 13 మందిని ఎన్నుకున్నారు.

ప్రస్తుత సమాజానికి అద్దం మౌమితా ఆలం కవిత్వం

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

నేడు ప్రపంచంలో జరుగుతున్న అనేక రాజకీయ సామాజిక పరిణామాలను మౌమితా ఆలం కవిత్వం అద్దం పడుతుందని కవి మహమూద్ కొనియాడారు. మౌమితా ఆలం ఆంగ్లంలో కవిత్వం రాస్తున్న పశ్చిమ బెంగాల్‌కు చెందిన కవయిత్రి. కాగా ఆమె ఆంగ్లంలో రాసిన కొన్ని కవితలని విరసం సభ్యుడు కవి ఉదయమిత్ర తెలుగులోకి అనువదించి 'రాయకూడని పద్యం' పేరుతో పుస్తం రూపంలో తీసుకొచ్చారన్నారు. జనవిజ్ఞాన వేదిక (జెవివి), మత్రజ్యోతి సాహితీ సంస్థ సంయుక్తంగా ఆదివారం సాయంత్రం పరిచయ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా పుస్తకాన్ని మహమూద్ పరిచయం చేస్తూ, ప్రస్తుతం దేశంలో దేశం బయట ప్రభుత్వ విధానాల వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న సామాజిక సమస్యలన్నింటినీ స్పష్టమైన రాజకీయ అవగాహనతో బలమైన

మాట్లాడుతున్న మహమూద్

అభివ్యక్తితో కవిత్వంగా ఆలం ఆంగ్లంలో రాస్తే సరళమైన తెలుగులో ఉదయమిత్ర పాఠకులకు అందించారన్నారు. గోహత్య పేరుతో ముస్లింలను దళితుల మీద హింసను ప్రయోగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. ఇలాంటి వస్తువులతో కవయిత్రి కవిత్వం రాశారని అన్నారు. పాలస్తీనాపై ఇజ్రాయిల్ సాగిస్తున్న దాడిని తీవ్రమైన స్వరంతో అనేక కవితలలో విమర్శించారని అన్నారు. విరసం మాజీ కార్యదర్శి వరలక్ష్మి మాట్లాడుతూ మౌమితా ఆలం ఈ కాలాన్ని ప్రతిబింబించే విధంగా నియంతృత్వానికి ఆధిపత్య భావజా లానికి వ్యతిరేకంగా పీడిత ప్రజల పక్షాన బలమైన గొంతుకగా ఒక ముస్లిం స్త్రీగా ముస్లింలు ఎదుర్కొంటున్న వివక్ష పట్లే కాకుండా దళితులు ఆదివాసీలు వలస కార్మికుల వైపు నిలబడి కవిత్వం రాశారన్నారు. ఒక సంక్షోభ కాలంలో రచయితలు నిర్వహించాల్సిన పాత్ర పట్ల స్పష్టత ఉన్న కవి మేధావి మౌమిత అన్నారు. సాహసోపేతంగా ఫాసిజాన్ని నిలదీస్తూ రచనలు చేస్తున్న మౌమితా ఆలం ఈ తరం రచయితలకు స్ఫూర్తిదాయకం అన్నారు. జెవివి రాష్ట్ర కార్యదర్శి సురేష్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో సాహిత్యాభిమానులతోపాటు జెవివి జిల్లా అధ్యక్షులు పోలంకి శ్రీరాములు, చైతన్య మహిళా సంఘం సభ్యురాలు పద్మ, సాహితీవేత్త దాదా హయాత్, జింకా సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - వేంపల్లె

వేంపల్లె మానవతా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి కోరారు. ఆదివారం నాలుగు రోడ్ల కూడలి వద్ద ఉన్న బస్ షెల్టర్‌లో చలివేంద్రాన్ని మానవతా సేవా సంస్థ ఏర్పాటు చేసింది. జడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి, వైసిపి మండల కన్వీనర్ చంద్రఓబుల్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్‌పిటిసి మాట్లాడుతూ వేసవి దృష్ట్యా చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో చేపడుతున్న వివిధ సేవ కార్యక్రమాలు ప్రశంసనీయమన్నారు. ప్రయాణికులు, పాదచారులకు చలివేంద్రాలు ఎంతో ఉపయోగ పడుతాయన్నారు. కార్యక్రమంలో మానవత వ్యవస్థాపకులు రామచంద్రారెడ్డి, చైర్మన్ చక్రపాణిరెడ్డి, సహాయ చైర్మన్ రవిశంకర్ గౌడ్, డైరెక్టర్ డాక్టర్ రాజారాం, ఓబుల్‌రెడ్డి, అనిల్‌కుమార్‌రెడ్డి, ఎంపిటిసి భారతి, కోశాధికారి శ్రావణ్‌కుమార్, డాక్టర్ అరుణ్, గోపి, నాగేంద్ర పాల్గొన్నారు.

చలివేంద్రాన్ని ప్రారభిస్తున్న జడ్‌పిటిసి రవికుమార్‌రెడ్డి, నాయకులు

టిడిపిలో చేరిన వారితో బిటెక్ రవి

టిడిపిలోకి 20 కుటుంబాలు

ప్రజాశక్తి - వేంపల్లె

మండలంలోని పాములూరు, అయ్యవారిపల్లె గ్రామాల్లోని 20 కుటుంబాలు ఆదివారం టిడిపి పార్టీలో చేరాయి. పార్టీలో చేరిన వారికి టిడిపి పులివెందుల అసెంబ్లీ అభ్యర్థి బిటెక్ రవీంద్రనాథ్‌రెడ్డి కండు వాలు వేసి ఆహ్వానించారు. పాములూరు గ్రామ వైసిపికి చెందిన ఎస్ మహబూబ్ బాషా, హాజీ భాష, బాబావలి, రఫీ, షఫీ, వల్లి, ఆరిఫ్, మస్తాన్ వలి, శ్రీరాములు శివ, హుస్సేన్ భాష, ఎస్ మహమ్మద్, మహబూబ్ బాషా, శివగంగాధర్, అబ్దుల్‌కు చెందిన మైనార్టీ కుటుంబాలు టిడిపిలో చేరినట్లు బిటెక్ రవి చెప్పారు. అయ్యవారిపల్లి గ్రామంలోని నాగేశ్వరరెడ్డి టిడిపిలో చేరినట్లు తెలిపారు. మైనార్టీ, బిసి కుటుంబాలు టిడిపిలో చేరడం సంతోషంగా ఉందన్నారు. ఈసారి పులివెందులలో టిడిపి జెండా ఎగుర వేస్తామని బిటెక్ రవి తెలిపారు. కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, టిడిపి తెలుగు రైతు జిల్లా అధ్యక్షుడు బాలస్వామిరెడ్డి, జిల్లా పార్లమెంట్ ఉపాధ్యక్షుడు జగన్నాథరెడ్డి, పాపిరెడ్డి, రామాంజనేయురెడ్డి, నిమ్మకాయల మహమ్మద్ దర్బార్, పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి చెందుతుందని జమ్మలమడుగు టిడిపి ఇన్‌ఛార్జి భూపేష్ రెడ్డి సతీమణి జ్యోతి తెలిపారు. మండలంలోని చిన్న దండ్లూరు గ్రామంలో ఆదివారం జ్యోతి, భూపేష్‌రెడ్డి తల్లి సరస్వతి బాబు ష్యూరిటీ.. భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి స్థానిక మహిళలు ఘనంగా స్వాగతం పలికారు. గ్రామంలోని గడపగడపకూ తిరుగుతూ సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ, కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు మోహన్‌రెడ్డి, నల్లపరెడ్డి, రామచంద్రారెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి, రాముడు, గోపాల్, పవన్ కుమార్‌రెడ్డి, రామాంజనేయులు, నాగేశ్వర్‌రెడ్డి, వెంకటరామిరెడ్డి, మునీంద్ర, శ్రీనివాసులు, టిడిపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

సునీత సమక్షంలో బొమ్మలు తయారు చేస్తున్న పిల్లలు

పిల్లల్లో సృజనాత్మకతను పెంచాలి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

పిల్లల్లో సృజనాత్మకతను పెంచాలని జనవిజ్ఞానవేదిక (జెవివి) ప్రధాన కార్యదర్శి సునీత సూచించారు. క్రాఫ్ట్ క్లాస్‌లో భాగంగా ఆదివారం బంకమన్ను (క్లే)తో పలు రకాల బొమ్మలను కలర్ పేపర్‌తో టిష్యూ హోల్డర్ బాక్స్ తయారీ విధానం నేర్పించారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ ప్లాస్టిక్‌తో చేసిన వస్తువుల కంటే బంకమన్ను, పేపర్లతో చేసిన వస్తువుల వల్ల పర్యావరణానికి ఎలాంటి హాని ఉండదన్నారు. ఇలాంటివి నేర్చుకోవడం వల్ల పిల్లలు తమ ఇంట్లో పేపర్లు కనిపించినప్పుడు అందంగా రకరకాల వస్తువులను సులభంగా తయారు చేయగలుగుతారన్నారు. తద్వారా పిల్లల్లో సృజనాత్మకత పెరుగుతుందన్నారు.

85 ఏళ్లు దాటిన వ్యక్తి అభ్యర్థిత్వానికి అర్హుడా ?

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాచమల్లు

భారత ప్రభుత్వ ఎన్నికల సంఘం 85ఏళ్లు దాటిన వ్యక్తికి ఇంటి నుండే ఓటు వేసేందుకు వెసులుబాటు ఇచ్చింది. శారీరక, మానసిక పరిస్థితి సరిగా ఉండదు కాబట్టి అలాంటి వ్యక్తికి వెసులుబాటు ఇచ్చినప్పుడు 85ఏళ్లు దాటిన ప్రొద్దుటూరు టిడిపి అభ్యర్థి ప్రజాసేవకు అర్హుడా అని ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాదరెడ్డి ప్రశ్నించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం ఎమ్మెల్యే 21వ వార్డులో ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 85ఏళ్ల వరద రాజులరెడ్డికి టిడిపి ప్రొద్దుటూరు నియోజకవర్గ అభ్యర్థిత్వం ఇవ్వడం ప్రజల దురదృష్ట మన్నారు. ఈ విషయమై టిడిపి అధినాయకత్వం పునరా లోచన చేయాలన్నారు. తానీ మాట వరదపైన వ్యతిరేకతతోనో.. ఇంకో కారణంగానో చెప్పడం లేదన్నారు. ఎన్నికలలో తనకు ఎవరో ఒకరు టిడిపి తరపున అభ్యర్థి అవసరమే అన్నారు. తాను కూడా తన వయసురీత్యా ఇక పదేళ్లకు మించి రాజకీయాలు చేయలేనన్నారు. కార్యక్రమంలో వార్డు ఇన్‌ఛార్జి కొవ్వూరు చైతన్యరెడ్డి, నాయకుడు కొవ్వూరు రమేష్‌రెడ్డి పాల్గొన్నారు.

మహారాజశ్రీ తాడిపత్రి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.NO:97/2019

Between:

Male Jaya Lakshmi ...Plaintiff

And

Chowtipalli Ram Narayana Reddy and 4 others ...Defendants

To

D2: Chowtipalli Ram Krishna Reddy S/o Late Surya Narayana Reddy, 1/74, APHB Colony, Dongalacheruvu, Near Vijayamma Garden, Kadapa Town & Dist.

2వ ప్రతివాదికి నోటీసు

పై కేసులో వాదులుగా ఉంటూ తమ హక్కు నిర్ధారణకై మరియు సూట్ దాఖలు ఆస్తిలో 1/6వ వంతు కొరకు మీ పైన పై కోర్టులో దావా దాఖలు చేసి ఉన్నారు. కోర్టు వారు సదరు దావాను మీ హాజరు కొరకు 15/04/2024 వ తేదిన వాయిదా వేసి యున్నారు. కావున మీరు పై కేసులో మీకు ఏమైనా అభ్యంతరము ఉన్న యెడల మీరు పై కోర్టులో పై తేదిన ఖుద్దున గానీ వకీలు ద్వారా గానీ ఉదయం 10:30 గం॥లకు హాజరై అభ్యంతరములు తెలుపుకొనవచ్చును. లేని యెడల విషయమును కోర్టు వారు మీ పరోక్షములో తీర్మానించబడును.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వి.మునయ్య,
వాదిపరం వకీలు, తాడిపత్రి.